www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 13 సెప్టెంబర్ 2023
5
వైఎస్ఆర్

మాట్లాడుతున్న డివిజన్ ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి

30 శాతం ఫ్యామిలీ పెన్షన్‌పై హర్షం

ప్రజాశక్తి - కడప అర్బన్

ఎల్ఐసి సిబ్బందికి 30 శాతం ఫ్యామిలీ పెంపు ఈనెల 11 నుంచి అమలు చేస్తూ కేంద్ర ఆర్థిక శాఖ గెజిట్ విడుదల చేయడం హర్షణీయమని ఎల్ఐసి ఉద్యోగుల సంఘం కడప డివిజన్ ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి, పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సుధీకర్ పేర్కొన్నారు. మంగళవారం ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు ఎస్.అక్బర్ బాషా ఆధ్వర్యంలో ప్రతిజ్ఞా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగేళ్ల సుదీర్ఘ పోరాటం తరువాత ఇప్పటికి సాకారమయ్యిందన్నారు. సాధారణ బీమా సిబ్బందికి కూడా ఫ్యామిలీ పెన్షన్ పెంపు వర్తింపచేస్తూ నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎల్ఐసిలో తొలిసారిగా 1997లో పెన్షన్ స్కీము సాధించిపెట్టిన యూనియన్ నేత ఎన్ ఎం సుందరం చిత్రపటానికి వారు పుష్పగుచ్ఛాలతో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎల్ఐసి ఉద్యోగుల పెన్షనర్ల సంఘాల నాయకులు అజయ్ కుమార్, అమీనా పర్వీన్, రాజు, నజీరుల్లా, కుమార్, శ్రీకృష్ణ, వసుప్రద, శ్రీవాణి, జయచంద్ర, రఘు, ఎల్లయ్య, నరసయ్య పాల్గొన్నారు.

కేసు వివరాలు తెలియజేస్తున్న ఎస్‌పి సిద్దార్థ్ కౌశల్

చోరీ కేసులో ఇద్దరు దొంగలు అరెస్టు

- ఎస్‌పి సిద్దార్థ్ కౌశల్

ప్రజాశక్తి - కడప అర్బన్

కడప టూ టౌన్ పరిధిలో బంగారు ఆభరణాల దుకాణంలో భారీ చోరీ కేసులో పోలీసులు ఇద్దరు దొంగలను అరెస్టు చేసినట్లు ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ పేర్కొన్నారు. మంగళవారం పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ. 40 లక్షల 70 వేల విలువైన 808 గ్రాముల బంగారం, స్కూటర్ స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. పరారీలో ఉన్న మరో ఇద్దరు నిందితుల కోసం ప్రత్యేక పోలీస్ బృందాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. స్వాధీనం చేసుకున్న వాటిలో ఐదు పాత బంగారు కడ్డీలు, 34 బంగారు ఉంగరాలు, బంగారు గొలుసు ఉన్నాయని తెలిపారు. బంగారు దుకాణాల అసోసియేషన్ వారికి గతంలో సి.సి కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అవగాహన కల్పించామని చెప్పారు. ప్రస్తుత చోరీ కేసు చేధనలో సి.సి కెమెరాల పాత్ర కీలకమని పేర్కొన్నారు. దొంగలను అరెస్టు చేసి భారీగా బంగారాన్ని రికవరీ చేసిన కడప డిఎస్‌పి ఎం.డి షరీఫ్ ఆధ్వర్యంలో కడప టూ టౌన్ సిఐ సయ్యద్ హాషం, ఎస్ఐలు యు.వై జయరాములు, ఎం.ఎన్ సంజీవ రాయుడు, ఎఎస్ఐ పి.భాస్కర్, హెడ్ కానిస్టేబుళ్లు సుధాకర్, రాము, కానిస్టేబుళ్లు రమేష్, తులసీరామ్, టిప్పు సుల్తాన్ ను అభినందించారు. నగదు రివార్డులు అందజేశారు.

రాజకీయ కక్ష సాధింపులు సహించేది లేదు

ప్రజాశక్తి - కడప అర్బన్

రాబోయే ఎన్నికల్లో ప్రత్యర్థులను ఎదుర్కోలేకే చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న జగన్మోహన్ రెడ్డి ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించక తప్పదని వక్తలు హెచ్చరించారు. మంగళవారం ప్రెస్ క్లబ్‌లో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర నాయకులు బి. హరి ప్రసాద్, ఎస్. గోవర్ధన్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్, బిఎస్పీ గురప్ప, కాంగ్రెస్ పార్టీ నాయకులు అలీ ఖాన్, ఆమ్ ఆద్మీ పార్టీ డాక్టర్ శ్రీనివాసులు, బిసి మహాసభ అవ్వారు మల్లికార్జున, జనతాదళ్ ప్రతాపరెడ్డి, లోక్ సత్తా కృష్ణ, సి ఆర్ వి ప్రసాద్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాల జగన్మోహన్ రెడ్డి పాలనలో అభివృద్ధి, సంక్షేమం పూర్తిగా దెబ్బతింటున్నారు. పట్టుమని పదివేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే ఒక్క పరిశ్రమ కూడా నెలకొల్పలేకపోయారన్నారు. ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగ యువత వలస పోతున్నదన్నారు. బిజెపితో అంటకాగుతున్న వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి కూడా రాష్ట్రంలో సిఐడిని అడ్డం పెట్టుకొని ప్రతిపక్ష కీలక నేతలపై అసలు పెట్టి వేధింపులకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు. కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి ఎన్ వెంకట శివ, సిపిఎం నగర కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్ నాగ సుబ్బారెడ్డి, ఎంవి సుబ్బారెడ్డి, పి చంద్రశేఖర్, కేసి బాదుల్లా, సావంత్ సుధాకర్, ఓబయ్య, మునయ్య, రామ్మోహన్ రెడ్డి, సిపిఎం నాయకులు డిఎం ఓబులేసు, సిపిఐ బ్రహ్మం, భాగ్యలక్ష్మి, ఆర్. బాబు పాల్గొన్నారు.

పార్టీ జెండా మోసిన వారికే ప్రాధాన్యత : కాంగ్రెస్

ప్రజాశక్తి - కడప

సమావేశంలో మాట్లాడుతున్న చీకటి చార్లెస్

కష్టకాలంలో పార్టీని వీడకుండా నిరంతరం శ్రమించి పార్టీ జెండా మోసిన వారికి అధిష్టానం పెద్దపీట వేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్ డిమాండ్ చేశారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీకి నిరంతరం సేవ చేసిన వారికి అన్యాయం చేయకుండా వారికి సముచిత న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కులాలు, మతాల పేరు చెప్పుకుని కొంతమంది రాజకీయాలు చేస్తున్నారని పేర్కొన్నారు. పార్టీలోని పెద్ద నాయకులు ఇవన్నీ గమనించాలని, లేకుంటే పార్టీని అంటిపెట్టుకున్న నాయకులు వారి మనోభావాలు దెబ్బతింటాయని చెప్పారు. సమావేశంలో హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు పాలగిరి శివ, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు మామిళ్ళ బాబు పాల్గొన్నారు.

ఇంటి స్థలం దురాక్రమణ

ప్రజాశక్తి-పోరుమామిళ్ల టౌన్

ప్రభుత్వం ఇచ్చిన పట్టాను చూపుతున్న బాధితులు

పట్టణంలోని సుందరయ్య కాలనీలో సర్వే నంబర్ 1264లో ఉన్న మూడు సెంట్ల స్థలాన్ని సిద్ధవరం గ్రామానికి చెందిన అంబారం వెంకటసుబ్బారెడ్డి ఆక్రమించి తమను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని బాధితులు మస్తాన్, సుభాషిణి వాపోయారు. మంగళవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ పదేళ్లుగా పురిగుడిసె నిర్మించుకుని జీవిస్తున్నామని, సిమెంట్ రేకులతో ఇల్లు వేసుకోవాలని ప్రయత్నిస్తే వెంకటసుబ్బారెడ్డి అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూలీ, నాలీ చేసుకుని జీవించే తమ స్థలాన్ని ఆక్రమించి పలు రకాలుగా ఇబ్బందులు గురిచేస్తున్నారని, సంబంధితాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.

కార్మిక శాఖలో భారీ కుంభకోణం

కడప : టిడిపి ప్రభుత్వం హయంలో స్కిల్ స్కాం కంటే కార్మిక శాఖలో పెద్ద అవినీతి, కుంభకోణం జరిగిందని వైసిపి జిల్లా అధికార ప్రతినిధి కిషోర్ అన్నారు. మంగళవారం వైసిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టిడిపి ప్రభుత్వంలో ఇఎస్ఐ అసుపత్రులలో మందుల కొనుగోళ్లలో పెద్ద అవినీతి చోటుచేసుకుంది అన్నారు. కమీషన్ల కోసం నాణ్యతలేని పరికరాలను కొనుగోలు చేసి దోపిడీకి పాల్పడ్డారన్నారు. కడప ఇఎస్ఐ అసుపత్రిలోనూ భారీ అక్రమాలు జరిగాయన్నారు. ఇది వరకు కొంత మందిని తూతూ మంత్రంగా విచారించి చేతులుదులుపుకున్నారు అని చెప్పారు. వీటన్నిటిపై ఇప్పుడు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి కార్మికుల సొమ్ము రికవరీ చేయాలన్నారు. సమావేశంలో వైసిపి జిల్లా ఎస్‌సి సెల్ అధ్యక్షులు వినోద్ కుమార్ పాల్గొన్నారు.

మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

కలసపాడు : మండలంలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మంగళవారం అండర్ - 14, అండర్ -17 విభాగల్లో మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. ఎంఇఒ మస్తాన్, బాలికల హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మెర్సిమాలిని, అన్ని పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు.

విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న ఎంఇఒ

అభివృద్ధి దిశగా అడుగులేయాలి

ప్రజాశక్తి - కడప

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న సిఎం ముఖ్య కార్యనిర్వాహకులు సమీర్‌శర్మ

రాష్ట్ర ప్రభుత్వ ఆశయం మేరకు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేస్తూ సుస్థిర అభివృద్ధి లక్ష్య సాధన దిశగా జిల్లా అడుగులేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య కార్యనిర్వహకులు డాక్టర్ సమీర్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ స్పందన హాలులో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజుతో కలిసి జిల్లాలో ఆరోగ్యం, విద్య, మహిళా శిశు అభివృద్ధి తీరుపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెసిగణేష్ కుమార్, కడప నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ సమీర్ శర్మ మాట్లాడుతూ వైఎస్ఆర్ జిల్లాలో అభివృద్ధి అన్ని విధాలా సంతృప్తికరంగా సాగుతోందని ~~ కలెక్టర్ విజయ్ రామరాజు, జిల్లా అధికారులను అభినందించారు. జిల్లా అభివృద్ధి లక్ష్య సాధనల అధికారులు కీలక పాత్ర పోషించాలన్నారు. విద్య, వైద్యం, పోషకాహారం, మహిళా శిశు అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాల్లో.. రక్త హీనత ఉన్న 10-19 ఏళ్ల బాలికలను గుర్తించి వారికి ఐరన్ టాబ్లెట్స్ పంపిణీ చేయాలన్నారు. రక్త హీనత ఉన్న 15-49 ఏళ్ల గర్భిణులను పిహెచ్‌సిలు, అంగన్వాడీల్లో పౌష్టిహాకారం అందించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు, సిబ్బంది సమన్వయంతో వైఎస్ఆర్ జిల్లా నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేశామన్నారు. కార్యక్రమంలో డిఆర్ఒ గంగాధర్ గౌడ్, ఆర్‌డిఒ ధర్మ చంద్రారెడ్డి, డిఎంఒ, జడ్‌పి సిఇఒలు ప్రభాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ, విద్యా, ఐసిడిఎస్ శాఖల అధికారులు నాగరాజు, హిమదేవి, రాఘవరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఇతర శాఖాధికారులు పాల్గొన్నారు.

బకాయిలపై ప్రత్యేక దృష్టి సారించండి

ఎపిఎస్‌పిడిసిఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ ధర్మజ్ఞాని

సమావేశంలో మాట్లాడుతున్న ఎపిఎస్‌పిడిసిఎల్ సిజిఎం ధర్మ జ్ఞాని

ప్రజాశక్తి - కడప

విద్యుత్ సంస్థలో పనిచేసే ఉద్యోగి తాము చేయబోయే పనిమీద ముందుగా లక్ష్యాలను నిర్దేశించుకుని పనిచేస్తే ఫలితాలు అద్భుతంగా ఉంటాయని దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ ధర్మజ్ఞాని అన్నారు. ప్రధానంగా విద్యుత్ బకాయిలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. మంగళవారం కడప లోని విద్యుత్ భవన్ లోని సమావేశ మందిరంలో ఉమ్మడి వైఎస్ఆర్ జిల్లా అధికారులతో ఆర్థిక ప్రగతిపై సమీక్ష సమావేశం ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిల్ స్టాప్ సర్వీసులు, విద్యుత్ చౌర్యంపై వేసిన అపరాధ రుసుములు, డెవలప్మెంట్ ఛార్జీలు, మొండి బకాయిలు మొత్తం జిల్లాలో రూ. 47 కోట్ల మేర పేరుకపోయాయి అన్నారు. ఏ రోజుకు ఆ రోజు డబ్బు లు చెల్లించి విద్యుత్ కొనుగోలు చేసి వినియోగదారులకు సరఫరా చేస్తున్నామని చెప్పారు. వినియోగదారులు వారి విద్యుత్ సమస్యలపై కార్యాలయాలకు వచ్చినప్పుడు మర్యాదపూర్వకంగా వారితో మమేకమై వారి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో కార్పొరేట్ ఆఫీస్ తిరుపతి నుంచి అకౌంట్ ఆఫీసర్ రెవెన్యూ శ్రీధర్, ఎఎస్ఆర్ జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజినీర్ ఎస్.రమణ, సీనియర్ అకౌంట్ ఆఫీసర్ మధు, అకౌంట్స్ ఆఫీసర్ మల్లికార్జున్, కడప డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజి నీర్ ఎల్. నరసింహప్రసాద్, వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల అకౌంట్స్ అధికారులు పాల్గొన్నారు.

అధికారులు అంకిత భావంతో పనిచేయాలి : 'మేడా'

ప్రజాశక్తి-ఒంటిమిట్ట



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

మండంలోని అన్ని శాఖలాధికారులు అంకితభావంతో పని చేయాలని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మంగళవారం ఎంపిపి గడ్డ జనార్ధన్‌రెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంపిడిఒ రెడ్డయ్య సమావేశాన్ని ప్రారంభించారు. ముందుగా ఉపాధి ఎపిఒ శంకర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని సాలాబాద్, కొత్తమాధవరం మిన హాయించి అన్ని పంచాయతీల్లో హార్టికల్చర్ కింద నిమ్మ, మామిడి మొక్క లను ఇచ్చామని చెప్పారు. రైతులు ముందుకొచ్చి మొక్కలను తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే జోక్యం చేసుకుంటూ సర్వసభ్య సమా వేశంలో ఇచ్చిన హామీలను అధికారులు ఏమాత్రం నెరవేర్చారని ఎంపిడి ఒను ప్రశ్నించగా ఆయన సరైన సమాధానం ఇవ్వకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగాలు చేయడం ఇష్టం లేకపోతే మానుకోవచ్చని అస హనం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలు పట్ల శ్రద్ధ వహిం చకపోతే తాను సహించనని పేర్కొన్నారు. మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్షురాలు, కొత్త మాధవరం ఎంపిటిసి బోగా గీతాదేవి మాట్లాడుతూ సర్వసభ్య సమావేశం గురించి తనకు సమాచారం ఇవ్వలేదని అధికారులు చాలా బాధ్యత రహితంగా ప్రవర్తిస్తున్నారని సభ దృష్టికి తీసుకొచ్చారు. పైగా తన ఓటును ఎన్నికల అధికారులు తొగించారని, తాను బతికున్నట్టా, లేక చని పోయినట్టా అని ప్రశ్నించారు. ఈ విషయంలో ఎమ్మెల్యే జోక్యం చేసుకుంటూ బిఎల్‌ఒను సస్పెండ్ చేయాలని తహ శీల్దార్‌కు ఆదేశాలు జారీ చేశారు. విఆర్ ఒలు కూడా బాధ్యతారహితంగా వ్యవహ రిస్తున్నట్లు ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని, వారిపైనా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రెవెన్యూ, ఆరోగ్య, విద్యా, పశు సంవర్ధకశాఖ, ఉపాధి, ఉద్యాన, పంచాయతీ , ఆర్అండ్‌బి అధికారులు తమ శాఖల పనితీరుపై వివరించారు. చివరగా సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఈనెల 15 నుంచి అక్టోబర్ 15 వరకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులు, అందరూ కూడా ప్రతి ఇంటింటికి పోయి వారి సమస్యలు తెలుసుకుని ఆరోగ్య పరంగా ఎలాంటి ఇబ్బందులున్నా వారికి అన్ని విధాలా సహాయ సహకరాలు అందించాలని సూచించారు. అంతకుముందు సాలాబాద్ గ్రామంలో ఏర్పాటు చేసిన సచివాలయ భవనాన్ని ప్రారభించారు. కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల శాఖ డైరెక్టరర్ వేణుగోపాల్ రెడ్డి కో- ఆప్షన్ సభ్యులు మహ్మద్ రఫీ, ఎంపిటిసిలు, మండలంలోని అన్ని పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులు, ఎస్ఐ మధుసూదనరావు, పోలీసులు పాల్గొన్నారు.

కోర్సు బ్యాచ్‌ను ప్రారంభిస్తున్న డిప్యూటీ సిఎం అంజాద్‌బాషా

ముస్లిం మైనార్టీలకు పెద్దపీట

ప్రజాశక్తి - కడప

ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ముస్లిం మైనార్టీలకు పెద్దపీట వేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ముస్లిం మైనార్టీలు వినియోగించుకోవాలని ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజాద్‌బాషా అన్నారు. మంగళవారం స్థానిక రవీంద్ర నగర్‌లోని ఏపీ ఉర్దూ అకాడమీ సెంటర్‌లో డొమెస్టిక్ డాటా ఎంట్రీ 90 రోజుల కోర్సు బ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కడప పట్టణంలోని రవీంద్రనగర్ ఉన్న ఏపీ ఉర్దూ అకాడమీలో కంప్యూటర్ ట్రైనింగ్ బ్యాచ్ ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. కోరు కు 10వ తరగతి పాస్ అయి 40 సంవత్సరాల లోపు ఉన్న యువతి యువకులు అర్హులని, మైనార్టీ విద్యార్థులకు ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రెడ్డి ప్రసాద్ విరాళంగా 10 కుర్చీలను అందించారు. డివిజన్ ఇన్‌ఛార్జి మురాద్ కేంద్రానికి రెండు కంప్యూటర్లు ఇచ్చేందుకు హామీ ఇచ్చారు.

13 నుంచి ఫీజులు చెల్లించొచ్చు

కడప : కడప ప్రభుత్వ పురుషుల కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు నోటిఫికేషన్ విడుదల అయిందని, విద్యార్థులు ఈనెల 13 నుంచి ఫీజులు చెల్లించ వచ్చునని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.రవీంద్రనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. అవకాశాన్ని 2020 బ్యాచ్ విద్యార్థులు విని యోగించుకోవాలని కోరారు. కడప ప్రభుత్వ పురుషుల కళాశాలలో 2015, 2016, 2017, 2018, 2019 విద్యా సంవత్సరాల్లో తృతీయ సంవత్సరం పరీక్షలు రాసిన విద్యార్థులకు, ఆ పరీక్షల్లో పాస్ కాకుండా మిగిలిపోయిన సబ్జెక్టులకు సప్లమెంటరీ కోసం చిట్ట చివరి అవకాశంగా మరో అవకాశం కల్పిస్తున్నట్లు ప్రిన్సి పల్ పేర్కొన్నారు. ఫీజులు చలానా ద్వారా చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. పూర్తి వివరాల కోసం పరీక్షల విభాగంలో సంప్రదించవచ్చునని తెలిపారు.

త్రివిక్రమ్ యాదవ్‌కు నియామక పత్రాన్ని అందజేస్తున్న నాయకులు

జిల్లా బిసి సంక్షేమ సంఘం

ప్రధాన కార్యదర్శిగా త్రివిక్రమ్ యాదవ్

కడప: జిల్లా బిసి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగా త్రివిక్రమ్ యాదవ్‌ను ఎన్నుకున్నారు. కడప నగరంలోని పాత రిమ్స్‌లో ఉన్న బిసి సంక్షేమ సంఘం కార్యాలయంలో మంగళవారం కడప జిల్లా బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తల లింగమూర్తి ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సంఘం నియమ నిబంధనలను అనేక మార్లు ఉల్లంఘించిన కారణంగా సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉన్న కొప్పుల శివ యాదవ్‌ను తొలగించాలని ఈ సందర్భంగా సమావేశంలో తీర్మానం చేశారు. ఆ తీర్మానాన్ని 40 కుల సంఘాల కార్యవర్గ సభ్యులు ఆమోదించి కొప్పుల శివ యాదవ్‌ను జిల్లా ప్రధాన కార్యదర్శిగా తొలగించామని సంఘం అధ్యక్షులు బత్తల లింగమూర్తి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజు, సలహాదారులు సుంకేసుల ఖాదర్ బాషా తెలిపారు. ఆయనస్థానంలో జిల్లా త్రివిక్రమ్ యాదవ్‌ను ఎన్నుకున్నామని పేర్కొన్నారు. అనంతరం త్రివిక్రమ్ యాదవ్‌కు నియామకపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బత్తల లింగమూర్తి, జిల్లా వర్కింగ్ అధ్యక్షులు గోవింద్ నాగరాజు, గౌరవ అధ్యక్షులు గురుస్వామి, సలహా దారులు ఉపాధ్యక్షులు కల్యా సుధాకర్, యువజన అధ్యక్షులు సి ఆర్ ఐ సునీల్ జయంతి, మనుబోలు శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, అర్ల గంగయ్య, చిత్తరి నరసింహలు, పస్తం అంజి, కత్తి బ్రహ్మయ్య, సుబ్బారావు, పెద్ద రంగయ్య, ఆర్. మునిరత్నం, అంబులెన్సు నాగరాజు,.శ్రీనివాసులు, ముదిరాజ్, రాజశేఖర్, రామన్న, బాబాయ్య పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టు దుర్మార్గం

మదనపల్లె అర్బన్: టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుపై అక్రమ అరెస్టు దుర్మార్గపు చర్య అని నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ ఆరోపించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ చంద్రబాబును అరెస్టు చేయడంతో యువత దిగ్భ్రాంతికి గురయ్యారన్నారు. సమావేశంలో నాయకులు ముద్దుకృష్ణ నాయుడు, టౌన్ ప్రెసిడెంట్ ప్రణయ్ రాయల్, గండికోట గణేష్ కుమార్, మున్నా నాయక్ పాల్గొన్నారు.

డిప్యూటీ సిఎంను కలిసిన ఎస్‌పి, ఎస్‌పికి శుభాకాంక్షలు తెల్పుతున్న ప్రముఖులు

ఉప ముఖ్యమంత్రిని కలిసిన ఎస్‌పి

ప్రజాశక్తి - కడప

కడప జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సిద్ధార్థ కౌశల్ మంగళవారం ఉదయం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషాను ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనతోపాటు యువ నాయకులు ఎస్.బి.అహమ్మద్ బాషా, ఉమైర్ పాల్గొన్నారు. ఎస్పి సిద్దార్థ్ కౌశల్‌ను డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయంలో మంగళవారం హాకీ ఆంధ్రప్రదేశ్ కార్యదర్శి సుభాన్‌బాషా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిమ్ సాహెబ్, రఘునాథరెడ్డి పాల్గొన్నారు.

ఎస్‌పిని కలిసిన ఎన్‌జిఒ నాయకులు

కడప అర్బన్ : ఎస్పిగా బాధ్యతలు స్వీకరించిన సిద్ధార్థ కౌసిల్‌ను ఎపి ఎన్‌జిఒ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన్ను కలిసిన వారిలో ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బి. శ్రీని వాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.ప్రసాద్ యాదవ్,జిల్లా కార్యదర్శి డి.రవికుమార్ ఉన్నారు.

పర్యావరణ సహిత ఆంధ్రప్రదేశ్ అందరి బాధ్యత

ప్రజాశక్తి - కడప

రాష్ట్రాన్ని పర్యావరణ సహిత ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దే బాధ్యత మన చేతుల్లోనే ఉందని ముఖ్యమంత్రి ముఖ్య కార్యనిర్వహకులు డాక్టర్ సమీర్ శర్మ ఆసుపత్రులు, ఫ్యాక్టరీ యాజమాన్యాలు, నిర్వాహకులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ విసి హాలులో పర్యావరణ పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వ వ్యూహాత్మక ప్రణాళికపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లాలోని పలు ఆసుపత్రులు, అన్ని రకాల ఫ్యాక్టరీలు, ఫార్మసీటిక్ కంపెనీల యాజమాన్యాలు, పరిశ్రమల శాఖ, పర్యావరణ ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

పరిశీలన క్షుణ్ణంగా ఉండాలి

కడప : ఇంటింటికీ ఓటర్ల పరిశీలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.మంగళవారం విజయవాడలోని ఎలక్షన్ కమిషన్ కార్యాలయం నుండి 'ప్రత్యేక ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ 2024' కు సంబంధించి రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కార్యక్రమానికి కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుంచి కలెక్టర్ వి.విజయ్ రామరాజు తోపాటు, డిఆర్వో గంగాధర గౌడ్ హాజరయ్యారు. విసి అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ విధి విధానాల మేరకు జిల్లాలో అన్ని కార్యక్రమాలు ప్రణాళికాబద్ధంగా పూర్తి చేస్తున్నామని రాష్ట్ర ఎన్నికల అధికారికి తెలిపారు.

రక్తదాతలకు అవార్డులు పంపిణీ

కడప: కడప నగరంలోని ఎస్‌వి ఇంజినీరింగ్ కళాశాలలో హాండ్స్ 4 యు ఆధ్వర్యంలో రక్తదాతలకు మంగళవారం అవార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హాండ్స్ 4 యు సంస్థ వ్యవస్థాపకులు సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసి విలువైన ప్రాణాలను కాపాడాలని అన్నారు. కార్యక్రమానికి అతిథులుగా డాక్టర్ వారణాసి ప్రతాపరెడ్డి, నెహ్రూ యువకేంద్రం జిల్లా అధికారి మణికంఠ, సిఆర్ఐ సునీల్, ప్రిన్సిపల్ డాక్టర్ వీర సుదర్శన రెడ్డి చేతుల మీదుగా సంస్థ సభ్యులకు అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ నాగేంద్ర, ఇబ్బంది, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

పరీక్షలను పర్యవేక్షిస్తున్న విసి ఆచార్య చింతా సుధాకర్

డిగ్రీ ఇన్‌స్టంట్ పరీక్ష కేంద్రంలో విసి తనిఖీ

ప్రజాశక్తి - కడప అర్బన్

యోగి వేమన విశ్వవిద్యాలయలో మంగళవారం మొదలైన డిగ్రీ కళాశాల ఇన్‌స్టంట్ పరీక్షలను వి సి ఆచార్య చింతా సుధాకర్ తనిఖీ చేశారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని ఎపిజె అబ్దుల్ కలాం కేంద్ర గ్రంథాలయానికి వచ్చారు. పరీక్షల తీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. నిర్వహణకు సంబంధించి అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎన్. ఈశ్వరరెడ్డి విసి దృష్టికి తెచ్చారు. విద్యార్థుల హాల్ టికెట్లను పరిశీలించారు. పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించాలని అదేశాలిచ్చారు. ఉదయం, మధ్యాహ్నం జరిగిన పరీక్షలకు 900 మంది విద్యార్థులు హాజరయ్యారని, 15 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని వివరించారు.

'లీడర్‌షిప్ స్కిల్' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి- కడప అర్బన్

నేటితరం యువతకు విద్యార్థులకు 'లీడర్‌షిప్ స్కిల్స్' పుస్తకం నాయకత్వ మార్గదర్శిగా నిలుస్తుందని యోగి వేమన విశ్వవిద్యాలయం విసి ఆచార్య చింతా సుధాకర్ అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ప్రిన్సిపల్ ఆచార్య సామాను రఘునాథరెడ్డి రచించిన పుస్తకాన్ని విసి తన ఛాంబర్‌లో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ యువత వృత్తిపరమైన నైపుణ్యాలను ఆకళింపు చేసుకుని, వారి వ్యక్తిత్వ అభివృద్ధికి పుస్తకం పాటుపడుతుందన్నారు. వ్యక్తిత్వ వికాసం అనేది ఒక వ్యక్తి శారీరక, భావోద్వేగ, మేధోపరమైన కోణాలలో నిరంతర వృద్ధిని జరుగుతుందన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వై.పి.వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ నైతిక సూత్రాలు, నాయకత్వ లక్షణాలు, ఉన్నతమైన వ్యక్తిత్వం కోసం సహాయపడుతాయన్నారు. మేనేజ్మెంట్ విద్యార్థులకు ప్రయోజనకరం ఈ పుస్తమన్నారు. కార్యక్రమంలో ఐక్యూ ఎసి సంచాలకులు సుబ్రహ్మణ్య శర్మ, ఆచార్య ఎన్ సి గంగిరెడ్డి, ఆచార్య చంద్రశేఖర్ పాల్గొన్నారు

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న విసి

'సహారా' సంస్థపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ప్రజల వద్ద డబ్బు వసూలు చేసి తిరిగి ఇవ్వకుండా మోసం చేస్తున్న సహారా క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ సంస్థపై అధికారులు చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ డిమాండ్ చేశారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం పాత బస్టాండ్ రోడ్డులోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఫైన మూత వేసిన సహారా కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ కొన్నేళ్లుగా జమ్మలమడుగు పట్టణంలో పేద, మధ్య తరగతి కుటుంబ ప్రజల నుంచి రోజువారీగా కొంత సొమ్మును కొంతమంది ఏజెంట్లు ద్వారా సహారాలో వచ్చారన్నారు. నాలుగేళ్ల తర్వాత కట్టిన మొత్తానికి కొంత వడ్డీ వేసి ఇస్తూ వచ్చారన్నారు. ఇది నమ్మిన ప్రజలు ఇతర గ్రామాల వారు సైతం సహారాలో డబ్బులు ఎక్కువ మొత్తంలో కట్టారన్నారు. నాలుగు నెలలపైగా ఏజెంట్లు ప్రజల వద్దకు డబ్బులు కట్టుంచుకోవడానికి రావడం తగ్గించారని, తర్వాత పూర్తిగా మానేశారన్నారు. కొంత మందికి కాలపరిమితి అయిపోయినా కట్టిన డబ్బులు ఇవ్వాలని ప్రజలు వెళితే కార్యాలయం మూసేశారన్నారు. నెల రోజులుగా సహారా కార్యాలయం మూత వేసే ఉందన్నారు. కట్టిన డబ్బులు రాక ఎవరిని అడగాలో తెలియక బాధితులు ఇబ్బంది పడుతున్నారన్నారు. జమ్మలమడుగులోనే వంద మందికి పైగా ఖాతాదారులు ఉన్నారన్నారు. కొందరికి రూ.70వేలు, మరికొందరికి రూ.20 వేలు, రూ.15 వేలు, ఇలా లక్షల రూపాయలు సహారా క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ సంస్థ ఇవ్వాలని వివరించారు. కార్యక్రమంలో నాయకులు సూరి, ఆంజనేయులు, భరత్, నవీన్ పాల్గొన్నారు.

మూసివేసిన కార్యాలయం వద్ద డివైఎఫ్ఐ నాయకులు

నిబద్ధతతో ఓటర్ల జాబితా తయారు చేయాలి : ఆర్‌డిఒ

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ప్రతి ఒక్క అధికారి ఓటర్ల జాబితాను నిబద్ధతతో తయారు చేయాలని ఆర్‌డిఒ జి.శ్రీనివాసులు సూచించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయం సభా భవనంలో శనివారం ఆయన రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ శ్రీనివాసులు మాట్లాడుతూ ఓటర్ జాబితాను త్వరలోనే మీకు అందిస్తామని నాయకులకు తెలిపారు. అందులో ఎలాంటి అవకతవకలున్నా తమ దృష్టికి తేవాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్లు గుర్రప్ప, షఫీ, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ మస్తాన్‌వలి, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్‌డిఒ శ్రీనివాసులు

రాష్ట్రంలో మాఫియా రాజ్యం : పిసిసి

ప్రజాశక్తి - వేంపల్లె

జగన్ పాలనలో రాష్ట్రంలో మాఫియా రాజ్యం సాగుతోందని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నరేంద్ర మోడీ పాలనలో దేశంలో సబ్ కా వికాస్ బదులు సబ్ కా వినాస్ అమలవుతోందన్నారు. మోడీ పాలనలో దేశం అప్పుల భారత్ అయినట్లు చెప్పారు. 9ఏళ్లల్లో రూ.109 లక్షల కోట్లు అదనపు అప్పు కేంద్రం చేసిందన్నారు. నౌకాశ్రయం, విమానాశ్రయాలు, రైల్వేస్టేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థలను మోడీ ప్రభుత్వం అమ్మేస్తున్నట్లు చెప్పారు. వంటగ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు అందుబాటులో లేవన్నారు. 14 లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు చెప్పారు. ప్రత్యేకహోదాకు కేంద్ర ప్రభుత్వం పంగనామాలు పెట్టిందని విమర్శించారు. కక్ష రాజకీయాలు పరాకాష్టకు చేరాయన్నారు. తాలిబన్లు పాలన కంటే జగన్ పాలన మించిపోయిందని తెలిపారు. కాంగ్రెసు అధికారంలోకి వస్తే 6 సూత్రాల పథకం అమలవుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, అమర్, సుబ్బరాయుడు శివారెడ్డి, బద్రి, బాలం సుబ్బరాయుడు పాల్గొన్నారు.

గండిక్షేత్రం రామానంద్ స్వామి మృతి

ప్రజాశక్తి - చక్రాయపేట

జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన గండి క్షేత్రం పడమర వైపు ఉన్న కైలాస ఆశ్రమం శివాలయం శ్రీశ్రీశ్రీ యోగి రామానంద యతీంద్రుల స్వామి కడప నగరం జివిఆర్ టవర్స్‌లోని డాక్టర్ వంశీకృష్ణ శశిబిందు నివాసంలో మంగళవారం తుది శ్వాస విడిచారు. వీరు చిన్న నాడే ముస్లిం మతస్తుడైనప్పటికీ శివుని దేవాలయంతోపాటు పరమటి వైపున ఉన్న పలు దేవాలయాలు వీరి ద్వారానే ఏర్పడ్డాయి. ఆయన మృతదేహాన్ని మంగళవారం సాయంత్రం గండి క్షేత్రం పరమర వైపున ఉన్న శివాలయంకు చేర్చారు. అంతక్రియలు (మహాప్రస్థాన) బుధవారం మూడు గంటలకు గండి క్షేత్రంలోని స్వామివారి కైలాస ఆశ్రమం (శివాలయం)లో జరుగును.

శ్రీశ్రీశ్రీ యోగి రామానంద స్వామి (ఫైల్‌ఫొటో)

కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి - పెద్దముడియం

కుటుంబ కలహాల నేపథ్యంలో రిబ కమ్మ(48) అనే మహిళ విష గుళికలు తిని ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం బలప నగుడూరులో చోటు చేసు కుంది. రిబకమ్మ ఆమె కోడలు మనస్పర్ధలతో మంగళవారం ఉదయం ఇద్దరు గొడవ పడ్డారు. మనస్థాపానికి గురైన రిబకమ్మ పొలాల్లోకి వెళ్లి విషగుళికలు మింగగా.. పొలాల్లోని రైతులు గమనించి వెంటనే ఆమెను జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మహిళ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

మృతి చెందిన రిబకమ్మ

మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - పెద్దముడియం

మండలంలోని దిగువ కలవటాల గ్రామానికి చెందిన గురవయ్య అనే వ్యక్తి మంగళవారం స్థానిక కూడలి వద్ద అక్రమంగా మద్యం విక్రయిస్తుండడంతో సమాచారం అందుకున్న ఎస్ఐ రామకష్ణ దాడి చేసి అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుండి 40 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నమని ఎస్ఐ తెలిపారు. అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపామన్నారు. గ్రామాల్లో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చించారు.

స్వాధీనం చేసుకున్న మద్యంతో పోలీసులు

నేడు అనంతపురంలో ఎమ్మెల్యే పర్యటన

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని ఎన్.ఓబాయపల్లె పంచాయతీలోని అనంతపురం గ్రామంలో బుధవారం సాయంత్రం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిపి టి.లక్ష్మయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి గ్రామంలో పర్యటించనున్నారని తెలిపారు. మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారన్నారు. ఏవైనా సమస్యలుంటే ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తేవాలన్నారు. సచివాలయం సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, వాలంటీర్లు అందుబాటులో ఉండాలని ఎంపిపి సూచించారు.

నాసిరకం.. నాడు-నేడు పనులు

ప్రజాశక్తి - కొండాపురం

పది కాలాలపాటు పదిలంగా ఉండాల్సిన పాఠశాల భవనాలు నాసిరకంగా నిర్మితమవుతున్నాయి. మండల కేంద్రంలో నాడు-నేడు పనులు నాసిరకంగా జరుగుతున్నాయనే ఆరోపణలున్నాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గతంలో కుంటుపడిన కొన్ని పనులను చేపట్టి అభివృద్ధి చేయాలనే సంకల్పంతో నాడు-నేడు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆ పనులకు కోట్ల రూపాయలు విడుదల చేస్తున్నారు. ఇందులో భాగంగా విద్యాలయాల అభివృద్ధి, పాఠశాలల్లో అదనపు గదులు, మౌలిక వసతులు ఏర్పాటు వంటి పనుల కోసం కోట్ల రూపాయలు విడుదల చేస్తున్నారు. పనులను కాంట్రాక్టర్లు చేయడం వల్ల పనుల్లో నాశిరకం, అధిక ఖర్చులతో కూడుకుంటుందని భావించిన సిఎం ప్రభుత్వం వాటిని పాఠశాల ప్రధానోపాధ్యాయుల ద్వారా అయితే నాణ్యమైన పనులు జరుగుతాయని, ఎలాంటి అవకతవకలు ఉండవని భావించారు. ఆ పనులను ప్రధానోపాధ్యాయుల ద్వారా చేయిస్తున్నారు. ఈ పనులను పర్యవేక్షించడానికి ఒక కమిటీని కూడా నియమించారు. ఇందులో భాగంగా మండల కేంద్రమైన కొండాపురంలో విద్యాశాఖాధికారి కార్యాలయానికి పక్కనే (వంద అడుగుల దూరంలో) నూతన ప్రాథమిక పాఠశాల నిర్మాణం కోసం ప్రభుత్వం అనుమతులను మంజూరు చేసింది. ఇక్కడ నిర్మాణం చేస్తున్న పాఠశాల భవనం పనులను ప్రాథమిక దశ నుండే నాశిరకంగా నిర్మాణం చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. భవిష్యత్తులో భవనం కూలితే పిల్లలకు ప్రమాదం జరిగితే అందుకు బాధ్యులు ఎవరని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నాశిరకం పనుల విషయం ఎంఇఒ, పాఠశాల కమిటీకి, పర్యవేక్షణ అధికారులకు, ఇంజనీర్లకు తెలిసి కూడా మిన్నకుండిపోతున్నారనే ఆరోపణలున్నాయి. ఉన్నతాధికారులు పనులను పరిశీలించి, నాణ్యతగా చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

నిర్మాణంలోని నెర్రెలు బారిన గోడ

వేగవంతంగా అభివృద్ధి పనులు : కలెక్టర్

బస్టాండును పరిశీలిస్తున్న మాజీ సిఎస్, కలెక్టర్

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందుల పట్టణం మోడల్ టౌన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతంగా చేయాలని కలెక్టర్ విజయ్‌రామరాజు సూచించారు. అధికారులతో కలిసి మంగళవారం ఆయన ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పులివెందులలో జరుగుతున్న పనులు మెచ్చుకునేలా చేయాలని కోరారు. నిర్లక్ష్యంతో పనులు సరిగా చేయకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. జరుగుతున్న పనులు గురించి ఆరా తీశారు. రోడ్డు విస్తరణ పనులు ఎలా జరుగుతున్నాయనే దానిపై అధికారులు కలెక్టర్‌కు వివరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, పాడా ఒఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డి, ఆర్‌డిఒ వెంకటేశులు, ఫారెస్ట్ అధికారి సందీప్‌కుమార్, పురపాలక చైర్మన్ వల్లెపు వరప్రసాద్, పురపాలక వైస్ చైర్మన్లు వైఎస్ మనోహర్‌రెడ్డి, హాఫీజ్, అధికారులు ఉన్నారు.

భవనాలను పరిశీలించిన మాజీ సిఎస్ సమీర్‌శర్మ

పట్టణంలో ఇటీవల ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించిన ఆర్‌టిసి బస్టాండ్, నగరవనం వంటి భవనాలను మాజీ సిఎస్ శర్మ, కలెక్టర్ విజయ్‌రామరాజు మంగళవారం అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ పులివెందులలో ఎన్నో అభివృద్ధి పనులు బాగా జరుగుతున్నాయని, గతంలో సీఎం ప్రారంభించిన ఆర్‌టిసి బస్టాండ్‌ను చూస్తూ ఉంటే ఎంతో అద్భుతంగా ఉందన్నారు. పట్టణవాసులకు ఆహ్లాదకరంగా ఉండేలా అన్ని రంగులతో నగరవనం ఏర్పాటు చేశారని తెలిపారు. రింగ్ రోడ్‌లో విద్యుత్ దీపాలు ఎంతో అలంకారంగా ఉన్నాయన్నారు. పులివెందులను చూస్తూ ఉంటే సిటీని తలపించేలా ఉందన్నారు. ముందుగా ఆయనకు పురపాలక చైర్మన్, వైస్ చైర్మన్, అధికారులు ఘన స్వాగతం పలికారు.

రాష్ట్రానికే తలమానికం వేల్పుల సచివాలయం

పులివెందుల టౌన్ : రాష్ట్రంలోనే వేముల మండలం వేల్పుల గ్రామ సచివాలయ భవనాలు తలమానికమని మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ కొనియాడారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ విజయ్‌రామారావుతో కలిసి వేల్పుల గ్రామ సచివాలయాన్ని ఆయన పరిశీలించారు. మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వేల్పులకు చేరుకోగానే కలెక్టర్, పాడా ప్రత్యేక అధికారి అనిల్‌కుమార్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, తహశీల్దార్, ఎంపిడిఒ, వేముల మాజీ ఎంపిపి ఉషారాణి, మాజీ మండల కన్వీనర్ లింగాల రామలింగారెడ్డి, పలువురు అధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. శర్మ సచివాలయ భవన సముదాయాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు.

ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి - చాపాడు

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి తెలిపారు. మైదుకూరు మండలం గంజికుంట సచివాలయ పరిధి లెక్కలవారిపల్లె గ్రామంలో మంగళవారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి ఇంటికెళ్లి సంక్షేమ పథకాల గురించి వివరించారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నామన్నారు. సాగు నీరు సకాలంలో అందేలా చూస్తున్నామన్నారు. ప్రతి పల్లెలో తమకు ఘనస్వాగతం పలుకుతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త ఎస్.నాగిరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీమణ్ నారాయణరెడ్డి, సొసైటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, వైసిపి నాయకులు లెక్కల శివారెడ్డి, వెంకటరెడ్డి, సుబ్బారెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పులివెందుల రూరల్ : వైసిపి ప్రభుత్వంలో ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందుతున్నాయని పురపాలక ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, పురపాలక చైర్మన్ వరప్రసాద్ తెలిపారు. పట్టణంలో గడపగడపకూ మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మిస్సమ్మ బంగ్లా, బయమ్మ తోట సచివాలయం పరిధిలో వారు పర్యటించారు. ఈ సందర్భంగా నాయకులు ప్రతి గడపకూ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సరిగా అందుతున్నాయా లేదా, ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఏమన్నా సమస్యలు ఉంటే వెంటనే సంబంధించి శాఖ అధికారులకు చరవాణి ద్వారా మాట్లాడి పరిష్కరించారు. కార్యక్రమంలో సిఎం వ్యక్తిగత కార్యదర్శి రవిశేఖర్, సివిల్ సప్లయ్ డైరెక్టర్ దాసరి హాల్ గంగాధర్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటూరు చిన్నప్ప, ఓతూరు రసూల్, సుధీకర్‌రెడ్డి, కౌన్సిలర్లు సాయిశైలజ, పుష్పవతి, పార్నపల్లి కిషోర్, ఖాదర్ బాషా, సిద్దయ్య, మస్తానవల్లి, రవి, కో-ఆప్షన్ చంద్రమౌళి, బలిజ సంఘం అధ్యక్షుడు గూడూరు గురుప్రసాద్, మాజీ రంగనాథ స్వామి ఆలయ చైర్మన్ యార్వ వెంకట సుబ్బయ్య, అంబకపల్లి నారాయణ స్వామి, అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ బ్యాటరీల నాగేం ద్రప్రసాద్, సచి వాలయ కన్వీనర్ చంద్రమౌళి, మున్సి పల్ కమి షనర్ నరసింహారెడ్డి, కోళ్ల భాస్కర, సోఫాల వీర, రాజేష్ నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

అండర్-14, 17 కబడ్డీ, ఖోఖో టోర్నమెంట్స్

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

స్థానిక రూరల్ పరిధిలోని తాళ్లమాపురం జిల్లా పరిషత్ హైస్కూల్ లో మంగళవారం ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, ప్రొద్దు టూరు మండలస్థాయి అండర్-14, అండర్-17 బాల,బాలికలకు కబడ్డీ, ఖోఖో టోర్నమెంట్ సెలక్షన్స్ ప్రధానోపాధ్యాయుడు వై.గోపీనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ క్రీడల్లో తాళ్లమాపురం పాఠ శాలను గుర్తించి, ప్రోత్సహిస్తున్నందుకు కీతజ్ఞతలు తెలిపారు. సర్పంచు మాచిరెడ్డి కొండారెడ్డి మాట్లా డుతూ ఇలా క్రీడాకారులను తమ ఊరిలో చూడ డం ఆనందంగా ఉందన్నారు. ఎంఇఒ సావిత్రమ్మ మాట్లాడుతూ క్రీడాకారులు జిల్లాస్థాయిలో ఆడా లని ఆకాక్షించారు. అండర్-17 ఖోఖో బాలుర విభాగంలో గోపికృష్ణ హైస్కూల్, జడ్పీ హెచ్ఎస్, తాళ్ళమాపురం, బాలికల భాగంలో వైవిఎస్ మునిసిపల్ గర్ల్స్ హైస్కూల్, ప్రొద్దుటూరు, జడ్పీ హెచ్ఎస్, తాళ్లమాపురం.. అండర్ -14 బాలుర విభాగంలో జడ్పీ హెచ్ఎస్ తాళ్లమాపురం, జీవన జ్యోతి హైస్కూల్, ప్రొద్దుటూరు, అండర్ -14 బాలికల విభాగంలో జడ్పీ హెచ్ఎస్ తాళ్ళమాపురం, వైవిఎస్ మునిసిపల్ గర్ల్స్ హైస్కూల్, ప్రొద్దుటూరు గెలుపొందారని గోపీనాథ్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో తాళ్ళమాపురం ఉపసర్పంచు మాచిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, విద్యాకమిటీ చేర్మెన్ అన్నపురెడ్డి మహేశ్వరి, మండల వ్యాయామ ఉపాధ్యాయులు షేక్ బాబు, కైపు ఓబయ్య, ప్రసాదరెడ్డి, నడిగడ్డ సుధాకర్, శ్యామ్యూల్, లక్ష్మీదేవి, ఉషారాణి, మాధవిలత, క్రిష్ణవేణి, సుహాస, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టు సక్రమమే : 'రాచమల్లు'

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టు వ్యవహారంలో అంతా సక్రమంగానే జరిగిందని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డి అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ వ్యవహారంలో రూ.371 కోట్లు దుర్వినియోగమైంది వాస్తవమేనని తెలిపారు. ఇందుకు రింగ్ మాస్టర్ చంద్రబాబు నాయుడు అని తేలినాకనే అన్ని ఆధారాలతో అరెస్టు చేశారని పేర్కొన్నారు. గంటా సుబ్బారావ్ అనే వ్యక్తిని నియమించి అతనికి నాలుగు పదవులు ఇచ్చి అతని ద్వారా కథ నడిపారన్నారు. అప్పట్లో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబుకు సంబంధం లేకుండా ఎలా ఉంటుందని ప్రశ్నించారు. బాబుపై నమోదు చేసిన తొమ్మిది రకాల సెక్షన్లలో 409 సెక్షన్ 10 సంవత్సరాల కన్న పైబడిన శిక్ష కాబట్టి ముందస్తు నోటీస్ అవసరం లేదన్నారు. ముందుగా ఎఫ్ఐఆర్‌లో లేకున్నా సిఐడి విచారణలో తేలింది కాబట్టి స్పీకర్‌కు ముందస్తు సమాచారం ఇచ్చి అరెస్టు చేశారన్నారు. అరెస్టు అక్రమమని చెబుతున్న వారు సిఐడిపై కేసు వేయాలని, చంద్రబాబు తన నిరోషిత్వాన్ని కోర్టులో నిరూపించుకోవాలని సూచించారు. చంద్రబాబు అరెస్టు సక్రమమేనని, కక్ష సాధింపు అసలే లేదని రాచమల్లు వివరించారు.

కాలుష్యాన్ని నియంత్రించాలంటూ సిఇకి వినతి

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

మండల పరిధిలోని థర్మల్ విద్యుత్ కేంద్రం చిమ్నీల ద్వారా కాలుష్యం అధికంగా వెలువడుతోందని, దీన్ని నియంత్రించాలంటూ కలమల్ల గ్రామ రాంప్రసాద్, కుమార్‌రాజా, మునిరాజా మంగళవారం ఆర్‌టిపిపి చీఫ్ ఇంజనీర్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిమ్నీల ద్వారా వెలువడు కాలుష్యంతో కలమల్ల గ్రామ ప్రజలు శ్వాసకోశ, చర్మ వ్యాధులతో బాధపడుతున్నారని తెలిపారు. ట్యాంకర్ల గేటు వద్ద రోడ్డుపైనే టిప్పర్లు ఆపడం వల్ల ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారని వివరించారు. బూడిదతో కూడిన నీళ్ల గ్రామానికి చెందిన వంకలో కలవడంతో నీరు మొత్తం కలుషితం అవుతోందని తెలిపారు.

ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

ప్రజాశక్తి - దువ్వూరు

వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తహశీల్దార్ రమాకుమారి సూచించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం ఆమె అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినాయక మండపాలు పోలీసు అనుమతితో పెట్టాలన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు, విద్యుత్, అగ్నిమాపక శాఖ అనుమతులు తప్పక పొందాలన్నారు. నిబంధనలు పాటిం చాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాసులు, విద్యుత్ అధికారి వీరారెడ్డి, అగ్నిమాపక అధికారి చంద్రుడు, నాగేంద్ర బాబు, ఆర్ఐ జాన్సన్, విఆర్ఒ రమణారెడ్డి పాల్గొన్నారు.

పులివెందుల టౌన్ : శాంతియుతంగా వినాయక చవితి పండుగ జరుపుకోవాలని పులివెందుల పట్టణ సిఐ రాజు తెలిపారు. మంగళవారం స్థానిక పట్టణ సిఐ పోలీస్‌స్టేషన్‌లో మతపెద్దలచే పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పండుగ, ఊరేగింపు సమయములో కులమత విభేదాలకు తావివ్వకుండా సమిష్టి కృషితో విజయవంతంగా జరుపుకోవాలని సూచించారు. పులివెందులలో హిందూ ముస్లిం ఐక్యమత్యం మరువలేనిదన్నారు. ఈ బంధం ఇలాగే కొనసాగించి, ఇతరులకు ఆదర్శం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఏవైనా సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకరావాలన్నారు. కార్యక్రమంలో మత సంఘ పెద్దలు, ఎఎస్ఐలు స్వామి, రామచంద్ర పాల్గొన్నారు.

మహారాజశ్రీ 1వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో, కడప
ఇ.పి.నెం.29/2018 ఇన్
ఆర్బిట్రేషన్ కేసు నెం.44/2016

మెస్సర్స్ శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్‌లిమిటెడ్, రిజిష్టర్ ఆఫీస్ నెం.123, అనగప్ప నక్షైన్ స్ట్రీట్, చెన్నై అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ నెం.3-6-478, 4వ అంతస్తు, ఆనంద్ ఎస్టేట్ లిబర్టీ రోడ్డు, హిమాయత్‌నగర్, హైద్రాబాద్ వారి బ్రాంచ్ ఆఫీస్, కడప, రిప్రిజెంటెడ్ బై జిపిఏ హోల్డరు, ఎస్.శ్రీనివాసులు, తండ్రి ఓబన్న, వయస్సు 43 సంII లు, కడప **...పిటీషనరు/ డిక్రీ హోల్డరు**

వర్సెస్

జి.సహదేవరెడ్డి, తండ్రి జి.మునిరెడ్డి, నివాసం నెం.1-724-బి, ఎర్రముక్కపల్లి కడప జిల్లా - 516004
.... రెస్పాండెంట్ / జెడిఆర్ నెం.1

1వ రెస్పాడెంట్‌కు అండర్ ఆర్డర్21 రూలు 66 నోటీసు

పై కనిన డిక్రీ హోల్డరు ఆర్బిట్రేషన్ కేసు నెం.44/2016లో ఇచ్చిన అవార్డు ప్రకారం డిక్రీహోల్డరుకు రాలసిన డబ్బును రాబట్టుకొనుటకు పై కనిన ఇ.పి.లోని షెడ్యూలు ఆస్తిని వేలం వేసి రాబట్టుకొనుటకు పై ఇ.పి.ని దాఖలు చేయడం జరిగింది. కనుక పై కనిన రెస్పాండెంట్ నెం.1 పై కనిన కోర్టులో **18.09.2023న ఉదయం 10.30గంIIలకు** స్వయంగా గాని అడ్వకేట్ ద్వారా గాని హాజరై అభ్యంతరములు తెలుపుకొనవలయును. మీరు మాజరు కాని పక్షంలో పై కనిన ఇ.పి.లో కనిన షెడ్యూలు ఆస్తిపై చర్యలు తీసుకొనబడునని ఇందుమూలముగా తెలియజేస్తున్నాము.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

సంII ఎం.సుధాకర్ బాబ్జీ
డిక్రీ హోల్డరు తరపున అడ్వకేట్

ఇసుక తరలింపుపై గ్రామస్తుల ఫిర్యాదు

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని వెదురూరు గ్రామ సమీపంలోని పెన్నా నది నుండి జగనన్న కాలనీల పేరుతో నిరంతరం ఇసుక తరలిస్తున్నారని ప్రజలు పోలీసులకు ఫిర్యాదు. ఏడు టిప్పర్ లారీలను పోలీసులకు అప్పగించారు. ఎస్ఐబి సిఐ మోహన్‌రెడ్డి, స్థానిక పోలీసులు గ్రామస్తుల ఫిర్యాదు మేరకు టిప్పర్లను స్టేషన్ వద్ద ఉంచారు. గ్రామంలో నిరంతరం ఇసుకను తరలిస్తూ భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుండడం వల్ల సమస్యలు తలెత్తు తున్నాయని ప్రజలు ఫిర్యాదులో పేర్కొన్నారు. జగనన్న కాలనీల పేరుతో ఇసుక అక్రమ తరలింపునకు చర్యలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆరోపించారు. ఇసుక జగనన్న కాలనీలకు తరలి వెళ్తుందా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారా అని విచారించి చర్యలు చేపట్టాలన్నారు.

వెదురూరు వద్ద టిప్పర్లను అడ్డుకున్న గ్రామస్తులు

తూతూ మంత్రంగా మండల సమావేశం

ప్రజాశక్తి - కొండాపురం

మండల కేంద్రంలోని స్త్రీశక్తి సభా భవనంలో మంగళవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం తూతూ మంత్రంగా సాగింది. మూడు నెలలకు ఒకసారి సమావేశాన్ని నిర్వహించి ప్రజల సమస్యలను పరిష్కరించాల్సి ఉంది. మండల సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు ఆయా ప్రాంత ప్రజల సమస్యలను సభ దృష్టికి తేవాల్సి ఉంది. అయితే ప్రజాప్రతినిధులు, అధికారులు పూర్తిస్థాయిలో హాజరుకాలేదు. మండలంలో 24మంది సర్పంచులు, 9మంది ఎంపిటిసిలు ఉన్నారు. కేవలం 15 మంది ప్రజాప్రతినిధులు, 20 మంది సంబంధిత ప్రభుత్వ శాఖల కిందిస్థాయి సిబ్బంది మాత్రమే హాజరయ్యారు. ఎంపిడిఒ సెలవుల్లో ఉండడంతో మండల ఇన్‌ఛార్జి అధికారి పి.శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎంపిపి సి.లక్ష్మీదేవి, జడ్పిటిసి వై.భారతి హాజరయ్యారు. గత సమావేశంలో సభ దృష్టికి తెచ్చిన సమస్యలు నీరు, విద్యుత్తు, డ్రయినేజీ సౌకర్యాలు, మౌలిక వసతులు కల్పన వంటి అనేక సమస్యలు, ఇంతవరకు ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని కొందరు సభ దృష్టికి తెచ్చారు. వాటికి అధికారులు పరిష్కారం చూపలేకపోయారు. గత సమస్యలు పరిష్కారం కాలేదని, ప్రస్తుత సమావేశంలో చర్చించాల్సిన ప్రజా సమ్యలు అనేకం ఉన్నాయని కొందరు సర్పంచులు, ఎంపిటిసిలు వాపోయారు. సభ్యుల సభ్యత్వం కోల్పోకుండా ఉండేందుకు సమావేశాన్ని ఏర్పాటు చేశారే తప్ప, ప్రజా సమస్యలు పరిష్కారం కోసం కాదని పలువురు విమర్శిస్తున్నారు. సమావేశాన్ని మమ అనిపించారనే ఆరోపణలున్నాయి.

నేడు ప్రవీణ్ తిరుమలకు పాదయాత్ర

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్టయిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటికి రావాలని తాను బుధవారం నుంచి తిరుమలకు పాదయాత్ర చేపడుతున్నట్లు టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ జివి ప్రవీణ్ కుమార్‌రెడ్డి తెలిపారు. స్థానికంగా ఆయన మాట్లాడుతూ అక్రమ అరెస్టులకు చంద్రబాబు భయపడరని, 40 ఏళ్ల రాజకీయ జీవితంలో అవినీతి లేని నాయకుడని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రదాత అన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్‌కు ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. విచారణకు పిలవకుండానే నేరుగా అరెస్టు చేయడం కేవలం రాజకీయ కక్ష సాధింపు చర్యగా ఆయన పేర్కొన్నారు. కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని, లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. జగన్‌ని గద్దె దించే రోజు తొందరలోనే ఉందన్నారు.

పత్తి, వేరుశనగ పంటల పరిశీలన

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

మండలంలోని పెద్దనపాడు, చిలమకూరు గ్రామాల పరిధిలో ప్రత్తి, వేరుశనగ పంటలను మంగళవారం కమలాపురం ఎడిఎ నరసింహారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వేరుశనగ పంటలో ప్రస్తుతం లద్దెపురుగు, ఆకు ముడత పురుగుల ఉధృతి ఉన్నందున రైతులు నోవాల్యూరాన్ అనే మందును 1మిల్లి లీటర్‌ను లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. వేరుశనగ పూతదశలో ఉంటే ఒక ఎకరాకు 200 కిలోల జిప్సమ్ ఎరువును భూమిలో 5 సెంటిమీటర్ల లోతులో వేసుకోవాలని తెలిపారు. ప్రత్తి పంటలో రసం పీల్చు పురుగుల బెడద ఉంటే ఫిప్రొనిల్ 2మిల్లి లీటర్లు, 19-19-19ను 10 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని తెలిపారు. ప్రతిరైతు ఇ క్రాప్ నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు సతీష్, శిల్పా, మాధవి, వినోద్, రైతులు పాల్గొన్నారు.

వేరుశనగ పంటను పరిశీలిస్తున్న అధికారులు

MUNICIPAL CORPORATION KADAPA

"ap 'e' procurement Short Tender Notice. "ap'e-procurement Tender Notice. /GGMP/15THFCG/GF/ATO/MCK dt: 12.09.2023

S.No.	Name of the Work	No. of Works	Ecv.Rs. in Lakhs
01	General Fund	09	57.50
02	15th FCG	02	46.46
03	CMDF	01	12.00
	TOTAL:-	**12**	**115.97**

05	Bid Document Download Start Date	Bid Document Download End Date	Bid Submission Closing Date & Time
05	12.09.2023@ 03.30 PM	19.09.2023@3.00 PM	19.09.2023@3.30 P.M
06	12.09.2023@ 03.30 PM	16.09.2023@3.00 P.M	16.09.2023@3.30 P.M

Further details can be seen at 'e'Procurement market place in **www.apeprocurement.gov.in** officer inviting bid, Commissioner, Municipal Corporation of Kadapa, A.P.

Commissioner
Kadapa Municipal Corporation,
YSR District

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి : కడప వారి కోర్టులో
I.A.No. 208/2021
మరియు I.A.No. 209/2021
O.S.No. 15/2011

పుత్తా రామచంద్రారెడ్డి గారి తరపున, జిపిఏ హోల్డర్, షేక్ సుభాన్ బాషా.
...పిటిషనర్/3వ ప్రతివాది

Vs

1. ఎస్.కె.వాహిదాఖానమ్ & 2 ఇతరులు.
...రెస్పాండెంట్లు/వాది & ప్రతివాదులు నెం.1&2

పై I.A.లో 1వ రెస్పాండెంట్/వాదికి పత్రికా ముఖముగా నోటీసు

1. శ్రీమతి ఎస్.కె.వాహిదాఖానమ్, W/o ఎస్.కె.మొహమ్మద్ గౌస్, ముస్లిం, డోర్‌నెం.1/2698 (అప్‌స్టైయిర్) పోర్షన్, ఏపిహెచ్‌బి కాలనీ, కడప.

అను మీమీద మరియు ఇద్దరి మీద పై I.A.ని సెక్షన్ 5 లిమిటేషన్ చట్ట ప్రకారం పై దావాలో ఆర్డర్ 9 రూల్13 క్రింద డిక్రీని రద్దు పరచమని పిటీషన్ సలుపగా, సదరు పిటీషన్ మీ యొక్క హాజరునకు గాను 27.09.2023వ తేదికి వాయిదా వున్నది. సదరు 27.09.2023వ తేదీ ఉ. గం.10.30నిIIలకు మీరు ఖుద్దున గానీ, వకీలు ద్వారా గానీ రాజశ్రీ పై కోర్టు నందు హాజరై, మీకు ఆక్షేపణలు/ అభ్యంతరాలు వున్న యెడల కోర్టు వారికి తెలుపుకోనంతట పై పిటిషన్‌ను మీ పరోక్షముగా తీర్మాణించెదరు.

//రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

కె.చంద్రమోహన్, డి.శ్రీదేవి,
అడ్వకేట్స్,
కడప.

మహారాజశ్రీ 1వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, కడప.
G.O.P.No: 51/2022

పి.చంద్రకళావతి, భర్త లేట్ నరసింహారెడ్డి, హిందూ, వయస్సు సుమారు 35 సంIIలు, టి.తుమ్మలపల్లె గ్రామం, తెల్లూరు, తొండూరు మండలం, కడప జిల్లా. **...పిటిషనరు**

Vs

Nill. **...రెస్పాండెంట్లు**

నోటీసు

పై నెంబరు కేసును మైనరు అయిన పి.వెంకటనరసింహారెడ్డి పేరు మీద ఉన్న క్రింద షెడ్యూలు దాఖలా ఆస్థిపైన లోను తీసుకొనుటకు దాఖలు చేసియున్నాము. ఇందు విషయమై ఎవరికైనా ఆక్షేపణలు ఉన్న ఎడల 14.9.2023 వ తేదీన ఉII10.30నిIIలకు పై కోర్టు నందు హాజరు అయి ఆక్షేపణలు తెలుపుకోగలరు.

షెడ్యూలు

Kadapa District, Proddatur Rural Sub-District, Thondur Mandal and Panchayat, Thellur Village, Fields lands Situated in
S.No.203/6- AC.2.93 Cents or 1.186 Hectors
S.No.102-6c- AC.0.10 Cents or 0.040 Hectors
S.No.102/5- AC.0.08 Cents or 0.032 Hectors
S.No.102/4- AC.0.07 Cents or 0.028 Hectors
Total Extent is AC. 3.18 Cents
Boundaries:-
East: Land of Yellaiahgari Sudhakar Reddy,
West: Land of Bojjayapalli,
North: Land of Bojjayapalli,
South: Land of Chandra Obul Reddy.
Including all easement rights.

యం.నాగిరెడ్డి
పిటిషనర్ తరపు న్యాయవాది